అంబులెన్స్- లారీ ఢీ

విజయవాడకు చెందిన ఆఫ్టింగ్ డ్రైవర్ రాజేష్ మృతి... కొత్తపల్లి జాతీయ రహదారిపై ఘటన

విశాలాంధ్ర-మందస : మందస మండలం కొత్తపల్లి ఫ్లై ఓవర్ సమీపంలో రోడ్డుకు పక్కన ఉన్న లారీ రోడ్డు ఎక్కుతున్న సమయంలో అంబులెన్స్ ఢీకొట్టడంతో అంబులెన్స్ ఆఫ్టింగ్ డ్రైవర్ మున్నంగి రాజేష్(27) తీవ్రగాయాల పాలై మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మున్నంగి రాజేష్ విజయవాడ, మొగలి రాజపురం టౌన్‌లో ఆఫ్టింగ్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం అంబులెన్స్ డ్రైవర్ ఎం.భరత్‌కుమార్‌తో కలిసి విజయవాడ కొత్త గవర్నమెంట్ ఆసుపత్రి నుండి ఒక మృతదేహంను కలకత్తాకు అప్పగించేందుకు తీసుకువెళ్లారు. సంబంధిత మృతదేహాన్ని అప్పగించి తిరిగి వస్తుండగా గురువారం ఉదయం మందస మండలం కొత్తపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం సంభవించింది. కొత్తపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న లారీ రోడ్డు ఎక్కుతున్న సమయంలో అంబులెన్స్ అతి వేగంతో లారీని ఢీకొంది. ఈ సంఘటనలో అంబులెన్స్ ఎడమవైపు కూర్చున్నటువంటి ఆఫ్టింగ్ డ్రైవర్ మున్నంగి రాజేష్(27) తలకు, శరీర భాగాలకు తీవ్రగాయాలయ్యాయి. కొన ఊపిరితో ఉన్న రాజేష్‌ను హైవే అంబులెన్స్ సిబ్బంది చికిత్స నిమిత్తం హుటాహుటిన మందస మండలం హరిపురం సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యసేవలు అందిస్తున్న సమయంలో పరిస్థితి విషమించి రాజేష్ మృతిచెందాడు. మృతుని భార్య సుధారాణి ఫిర్యాదు మేరకు మందస ఎస్సై వై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్టీ కార్యాలయ ప్రారంభానికి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలి

మండల పార్టీ అధ్యక్షుడు రమేష్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : టెక్కలి నియోజకవర్గ ఎన్‌టీఆర్ భవన్ కోటబొమ్మాళి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం శనివారం ఉదయం 7గంటలకు ప్రారంభించ బడుతుందని, ఈ కార్యాక్రమానికి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హజరు కావాలని స్థానిక టీడీపీ అధ్యక్షుడు బోయిన రమేష్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడులతో పాటు జిల్లా టీడీపీ ముఖ్య నాయకులు హజరవుతారని అలాగే నాలుగు మండలాలనుంచి సుమారు 10వేలు మంది కార్యాకర్తలు, అభిమానులు హజరవుతారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పై ఉందని అయన తెలిపారు. కాగా ఈ కార్యాక్రమానికి హజరైన నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు మధ్యాహ్నం 12 గంటలనుంచి విందు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

ఏపిఆర్ డిగ్రీ కళాశాల ప్రవేశపరీక్షలో 'కింజరాపు' ప్రతిభ

రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన 'అచ్యుతరావు'

విశాలాంధ్ర-నరసన్నపేట : నియోజక వర్గంలోని పోలాకి మండలం కింజరాపుపేట గ్రామానికి చెందిన కింజరాపు అచ్యుతరావు ఏపిఆర్ డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. గత నెలలో నిర్వహించిన ఈ పరీక్షలో అచ్యుతరావు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అచ్యుతరావు గత ఇంటర్మీడియట్‌ను నరసన్నపేటలో సంపత్ సాయి జూనియర్ కళాశాలలో హెచ్‌ఈసి చదివి, 890మార్కులు సాధించారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన అచ్యుతరావు రాష్ట్ర స్థాయితో ప్రథమ స్థానాన్ని సంపాదించటం పట్ల సంపత్ సాయి జూనియర్ కళాశాల, కరస్పాండెంట్, గణపతిరావు, విధ్యార్థి తల్లితండ్రులు, రమణమూర్తి, కళ్యాణీ హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు.

జగనన్న గృహ నిర్మాణ పనులు వేగవంతం చేద్దాం

విశాలాంధ్ర-పాతపట్నం : జగనన్న గృహ నిర్మాణ పనులు అందరం కలిసి కట్టుగా వేగవంతం చేద్దాం అంటూ వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ అన్నారు. శుక్రవారం స్థానిక బి సి కమ్యూనిటీ హాలులో జరిగిన గృహ నిర్మాణ శాఖ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అయనమాటాడుతూ జగనన్న సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని పేదలందరికీ ఇల్లు నిర్మించాలనే బృహత్తరమైన అలోచనలో భాగమే జగనన్న సొంత ఇంటి కల అని అన్నారు. ఇంటిపనులు పూర్తి చేసి జగనన్న కలలను నెరవేర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎ ఎం సి చైర్మన్ కొండాల అర్జునరావు, సర్పంచ్ ప్రతినిధి ఎస్ జోగారావు, నీలమణి దుర్గా ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఎంపిటిసి ఎరకయ్య, మండల ప్రత్యేక అధికారి మంచు కరుణాకర్, ఈవోపిఆర్డి నరసింహ ప్రసాద్ పండా, డిడి ప్రసాదరావు హౌసింగ్ డిఇ నరసింగరావు, ఏఈ జి భాస్కరరావు పాటు వైసిపి కార్యకర్తలు అభిమానులు హౌసింగ్ శాఖ ఇంజనీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ బిల్లులు ఉపసంహరించుకోవాలి

టీడీపీ నగర అధ్యక్షులు వెంకటేష్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వైసీపీ ప్రభుత్వ నిరంకుశ నిర్ణయంతో ప్రజలు అలమటిస్తుంటే 'మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు' భారీగా నెలనెలా పెంచుకుంటూ పోతున్న కరెంట్ బిల్లులు వడ్డనతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని, వైసీపీ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే విరమించుకొని ప్రజలకు విద్యుత్ బిల్లుల బాదుడు నుండి ఉపశమనం కలిగించాలని నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలాగే ప్రభుత్వం అన్నిధరలు పెంచుకుంటూ పోతే రాబోయే ఎన్నికలలో మిమ్మల్ని ప్రజలు తగ్గించుకుంటూ వెళ్లి ఘోరం గా ఓడిస్తూ భారీ మెజారిటీ తో తెలుగుదేశం పార్టీకు విజయం అందించి ప్రజలు వైసీపీ ప్రభుత్వం నిరంకుశ పాలననుండి ఉపశమనం పొందడం ఖాయమని అన్నారు.

ప్రతీ సంవత్సరం ఎండా కాలం ఎండల వేడితో ప్రజలు ఇబ్బందులు పడటం అందరకి తెల్సిందే అని కానీ ఈ సంవత్సరం భారీ గా ఎండలు తమ ప్రతాపాన్ని చూపుతూ ఎండ వేడితో ప్రజలు అల్లాడి పోతుంటే ప్రకృతికి పోటీగా ప్రభుత్వం పరుగులేడుతుందని తమ ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలును ఇప్పటికే అన్ని విధాలుగా ఇబ్బందులుకు గురి చేస్తూ నరకం చూపిస్తోందన్నారు. గత కొన్ని నెలలుగా వైసీపీ ప్రభుత్వం, ఏ ప్రభుత్వం, పెంచని విధంగా పలు పేర్లుతో కరెంటు బిల్లుల్లో రేట్లు భారీగా బాధేస్తూ కరెంటు బిల్లులు వినియోగదారులకు అందించి కరెంటు స్విచ్‌లు వేయకుండానే షాక్ లు కొట్టిస్తున్నారని అన్నారు. ఇంత వరకు ఈ వైసీపీ పాలనలో అంతా 'బాదుదు కార్యక్రమమే అని దీనితో ఇదేమి కర్మ మనకు రాష్ట్రానికి అని అన్నివర్గాల ప్రజలు గగ్గోలు పెడుతూ' ఈ ప్రభుత్వం నుండి తమకు ఎపుడూ విముక్తి లభిస్తోందా అని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారని, గత కొన్ని నెలల కంటే ఈ నెలలో వచ్చిన వేలాది రూపాయిల బిల్లులతో ప్రజలు ఎలా కట్టేదని ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పది రూపాయిలు ఇచ్చి వంద రూపాయిలు ప్రజల వద్ద నుంచి లాక్కొంటుందన్నారు. ఈ బాదుడు వెంటనే ప్రభుత్వం విరామించుకోవాలని వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యలమంచిలి గ్రామంలో డ్రోన్‌తో సమగ్ర భూసర్వే

విశాలాంధ్ర -జలుమూరు: మండలంలోని యలమంచిలి గ్రామంలో డ్రోన్ ఉపయోగించి భూ సర్వే నిర్వహించారు. వ్యవసాయ భూములతో పాటు గ్రామ కంఠం కాలీ ప్రదేశాల్లోనూ సర్వే జరుగుతోంది అని రెవెన్యూ అధికారులు తెలియచేశారు. పాసువుస్తకాలలో తప్పులు లేకుండా ఆన్లైన్లో పొందుపరచడం ద్వారా ఈ పాసుపుస్తకాలు మంజూరు చేస్తారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుపై రైతులు ఆసక్తి

విశాలాంధ్ర-జలుమూరు: మండలంలో పలు గ్రామాలకు చెందిన రైతులు పండ్ల తోటల సాగు పై ఆసక్తి చూపుతున్నారు. పొలం గట్ల పైన, పెరటిలో ఖాళీ స్థలాల్లో ఒకప్పుడు పండ్ల మొక్కలు పెంచే రైతులు గత రెండు మూడేళ్లగా పొలాల్లో పండ్ల తోటలు సాగుకు సిద్ధమవుతున్నారు. జామ, సపోటా, మామిడి, కొబ్బరి వంటి చెట్లను పెంచుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. చల్లవానిపేట నుంచి జలుమూరు వెళ్లే ప్రధాన రహదారి పక్కన పొలాల్లో పండ్లతోటలు వెలుస్తున్నాయి.

ఏపీఆర్‌జేసీలో మెరిసిన విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఏ పీ ఆర్ జే సీ లో కోటబొమ్మాళి మండలకేంద్రంలోగల విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరి చారు. గురువారం రాత్రి విడుదలైన ఏపీఆర్‌జేసీ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో 75వ ర్యాంకు శ్యామ్‌సంధ్యకు, 366 హనుమంతు భాంధవికు, 726 ఉప్పాడ ప్రశాంత్‌కు, 1345 కోన భారతికు, 1416 బమ్మిడి కవితలు ప్రతిభ కనబరిచారు. ఈ కోచింగ్ సెంటర్‌లో 30 మంది విద్యార్థులు హజరుకగా వారిలో ఐదుగురు మంచి ర్యాంక్‌లు రావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్ నిర్వాహకులకు కృతజ్ఞతులు తెలియజేశారు. కాగా కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఎన్.చైతన్య, ఎన్.జగదీష్‌లు ర్యాంకు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

దోమలను పుట్టకుండా చేద్దాం.... వ్యాధులను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: శుక్రవారం రొట్టవలస గ్రామంలో మలేరియా, టైఫాయిడ్ మరియు డెంగ్యూ వంటి వ్యాధుల నిర్మూలనపై గ్రామంలో అవగాహన పెంపొందించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి మూడడ్ల రమణమూర్తి, కె. హరీష్, పంచాయతీ సెక్రటరీ రాము, పి.హెచ్.సి హెల్త్ సూపర్వైజర్ ఫాల్గుణ రావు, శ్రీనివాసరావు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

12న ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

ఉప కార్మిక కమీషనర్ ఎస్.డి.వి.ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ నెల 12న ర్యాలీని నిర్వహించ నున్నట్లు ఉప కార్మిక కమీషనర్ ఎస్.డి.వి ప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. 12వ తేదీ ఉదయం 09.00 గం.లకు నగరంలో గల పాత బస్టాండ్ నుండి ర్యాలీ ప్రారంభమై ఏడు రోడ్ల కూడలి వద్ద ముగుస్తుందని చెప్పారు. ఈ ర్యాలీలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అవగాహన కల్పించనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

ఏపీ ఆర్జేసీలో 'జనని'కి 331 ర్యాంకు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఇటీవల నిర్వహించిన పరీక్షలలో పట్టణంలోని భవిత హైస్కూల్‌కు చెందిన అరసవల్లి జనని తన ప్రతిభతో మెరిసింది. ఈ పరీక్ష ఫలితాలు గురువారం రాత్రి వెలువడ్డాయి. ఇందులో బైపీసి విభాగంలో జనని రాష్ట్రస్థాయిలో 331 ర్యాంకు సాధించి తన సత్తా చాటారు. జననికి పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు, డైరెక్టర్ సువ్వారి సునీత, హెచ్‌ఎం కె.వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు అభినందించారు.

మోడల్ స్కూల్ ప్రవేశపరీక్షకు హాల్ టిక్కెట్లు విడుదల

విశాలాంధ్ర -కవిటి: 2023-24 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఈనెల 11న జరగనున్న ప్రవేశ పరీక్షకు హాల్ టిక్కెట్లు ఆన్లైన్లో విడుదలైనట్లు రాజపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యు.ఈశ్వరరావు తెలిపారు. ఎపిఎంఎస్.పిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్సైట్ నందు హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రవేశపరీక్షకు అభ్యర్థులు పరీక్ష సామాగ్రి, వాటర్ బాటిల్, హాల్టిక్కెట్ ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రం వద్దకు హాజరుకావాలని కోరారు.

33వ రోజు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-రణస్థలం : శాఖ గ్రంథాలయం లో ఉచిత వేసవి శిక్షణ తరగతులు భాగంగా 33 వ రోజు శుక్రవారం ముందుగా దినపత్రికల పఠనం, కథలను చదివించడం రాయించడం జరిగింది. కె భాస్కర్ రావు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ పదాలను రాయించడం చదివించడం, మరియు సింహం, కుందేలు కథ వివరించడం జరిగింది. గుడిపాటి శివప్రసాద్ గుణకారాలు, బాగా హారాలపై సులభ పద్ధతిలో సమాధానాన్ని ఎలా రాబట్టాలో వివరించారు. తదనంతరం విద్యార్థులు క్యారమ్స్, చెస్, బిజినెస్ గేమ్ పోటీల్లో పాల్గొన్నారు.

రైతులకు రూ.16కోట్ల విలువైన 52 పరికరాలు పంపిణీ

వైయస్సార్ యంత్ర సేవా పథకం ప్రారంభోత్సవంలో ధర్మాన

విశాలాంధ్ర -నరసన్నపేట : నియోజకవర్గ రైతాంగానికి రూ.16కోట్ల విలువైన 52పరికరాలను మాజీ డిప్యూటీ సిఎం, ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక మారుతీనగర్ జంక్షన్ ఆవరణలో వున్న దివంగత వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైయస్సార్ యంత్ర సేవా పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కృష్ణదాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి, ప్రతి రైతుకు వ్యవసాయం పండుగ.. దండుగ కాదని ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రతీ ఆర్బీకె పరిధిలో ఒక కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, రైతులకు ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లు వంటి వ్యవసాయ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. రైతులు గత రెండేళ్ళ నుండి వీటి ద్వారా లబ్ధి పొందుతున్నారని, యాంత్రీకరణ ద్వారా కూలీల కొరతకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయ్యిందన్నారు. రాష్ట్రంలోని 10,444ఆర్బీకేల పరిధిలో రైతులు ఒక గ్రూప్‌గా ఏర్పడి, ఈ వ్యవసాయ పరికరాలను తక్కువ ధరలకే ఇతర రైతులకు అద్దెకిచ్చేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని కృష్ణదాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట, జలుమూరు ఎంపిపిలు, ఆరంగి మురళీధర్, వాన గోపి, వైసిపి నాయకులు, చింతు రామారావు, ముద్దాడ బైరాగినాయుడు, రాజాపు అప్పన్న, కెసిహెచ్‌బి.గుప్తా, పాగోటి రాజారావు, తంగి మురళీకృష్ణ, బొబ్బాది ఈశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి, కె.శ్రీధర్, నరసన్నపేట ఏడి, కె.రవీంద్రభారతి, ఏఓ, కె.సునీత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ తొలి ఎజెండా

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ అశోక్

విశాలాంధ్ర -సోంపేట : ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళా తీసి అభివృద్ధిని పూర్తిగా నిరోధించిందని, ఇటువంటి పరిస్థితులను తీర్చిదిద్ది రాష్ట్రాన్ని గాడిలో పెట్టి మరింత అభివృద్ధిసాధించాలనే ధ్యేయంతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తెలుగుదేశం తొలి ఎజెండా పేరుతో తొలివిడత మేనిఫెస్టోను విడుదల చేశారని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. సోంపేటలో శుక్రవారం భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం పేరిట నియోజకవర్గస్థాయి అవగాహన సదస్సు అలాగే కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సోంపేట, కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం మండలాలు, ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి చెందిన ముఖ్య కార్యకర్తలు, నేతలు హాజరైన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ మాట్లాడారు. మహాశక్తి పథకం ద్వారా మహిళా సాధికారతకు పెద్దపీట వేసి అన్ని ఎన్నికల్లోను మహిళలకు సమంగా రిజర్వేషన్లు కల్పించి వారికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా వారి సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పేరిట ప్రతి తల్లి పిల్లలను చదివించేందుకు ప్రతి తల్లి ఖాతాలో 15వేలు జమ చేయనున్నట్లు తెలిపారు. దీపం పథకం కింద ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఇచ్చి మహిళా సౌకర్యానికి, సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు. యువగళం పేరిట గడచిన నాలుగేళ్లలో ఎటువంటి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక నిరాశకు గురైన యువత జీవితాల్లో మరింత ఉత్సాహం కల్పించేలా యువతకు సామాజిక, ఆర్థిక, ఉద్యోగ రంగాల ద్వారా మరిన్ని అవకాశాలు కల్పించి సామాజిక అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. ఇలా అమోఘమైన పథకాలు ప్రవేశపెట్టి వచ్చే ఎన్నికల్లో అధికారం సాధించడం ద్వారా జగన్ పాలనలో చిత్తయిన రాష్ట్రాన్ని మరింతగా ఆదుకునేందుకు చంద్రబాబు కృషిచేస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభిమానులు ఐక్యతగా పోరాడి వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారం లభించేలా ఆహర్నిశలు శ్రమించాలని అశోక్ కోరారు. సాలిన మామయ్య, ఉట్ల మోహన్‌గాంధీ, సదానందరౌళో, మద్దిల నాగేశ్వరరావు, బంగారు కురయ్య, ఆశి లీలారాణి, బాసుదేవ్ ప్రధాన్, మణిచంద్రప్రకాష్, మాదిన రామారావు, బాసుదేవ రౌళో, తదితరులు వైకాపా పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

మొదలుపెట్టి.. నిలిపేసిన కాలువ పనులు..!

గుత్తేదారు తీరుకు ప్రజలు బేజారు

విశాలాంధ్ర-ఆమదాలవలస: గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా నాయకులు ఇంటింటా తిరిగి ఆ పరిసరాల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే 15వ వార్డు బైరెడ్డి వీధి నాయుడు మాస్టర్ వీధి లలో కాలువల నిర్మాణం, ట్రెంచ్ వర్క్, తదితర పనులు ప్రజల కోరిక మేరకు ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకుగానో కాంటాక్ట్ పట్టించుకున్న గుత్తేదారు పనులు ప్రారంభించి ఇళ్ల ముంగిట మట్టిని పోసి పనులు అర్ధాంతరంగా ఆపేశాడు. తూ తూ మంత్రంగా చేయాలనుకున్న పనులను అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలపడంతో 15 రోజులుగా పనులు నిలిపివేశారు. వీధులు ఇరుకసందులు కావడంతో మట్టి పోగులు మధ్యలో వేయడం ద్వారా ఆ వీధి కుటుంబాలకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ఆవేదన చెందుతున్నారు. కాంట్రాక్టర్కు ఇష్టం వచ్చిన పద్ధతిలో పనులు చేస్తానని నేను జిల్లాలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ ని పనులు కోసం నాకే చెబుతారా అంటూ అధికారులపై నోరు చేసుకోవడంతో వారు కూడా మొండికేసి నాణ్యతల పాటించాల్సిందేనని పాలకుల వద్ద సైతం వివరించారు. పనుల నిర్వహణకు గుత్తేదారు అధికారులపై తీవ్ర ఒత్తిడి చేసినప్పటికీ ఫలితం దక్కలేదని తెలుస్తుంది. గుత్తేదారు నిర్వాకం కారణంగా ప్రజలు బేజారు అవుతున్నారు. సుమారు 5 లక్షలు విలువచేసే కాంటాక్ట్ పనులను దక్కించుకున్న గుత్తేదారు పనులు మొదలెట్టి నిలిపివేయడంపై స్థానికులు ఆవేదన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులకు వివరించినప్పటికీ చర్యలు చేపట్టకపోవడంతో స్థానిక ప్రజాప్రతిరణ కలిసేందుకు సిద్ధమవుతున్నారు.

నౌపడలో గాలివాన బీభత్సం... నేలకొరిగిన వంటశాల

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం నౌపడలో శుక్రవారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. అకస్మాత్తుగా వచ్చిన గాలులకు పలుచోట్ల చెట్లు నేలకూలాయి. వడగల్లు తో 15 నిమిషాల పాటు వాన కురినింది. రోడ్లపై చెట్లు విరిగివడ్డాయి. గ్రామానికి చెందిన వృద్ధురాలు గుజ్జు బుల్లమ్మ రేకుల షెడ్డు కూలిపోయి నిరాశ్రయులయింది. పలికిల రాజేశ్వరి కి చెందిన వంటగదిపై భారీ తాటిచెట్టు పడిపోవడంతో వంటగది నేలమట్టమైంది. ఎల్తూరు సురేష్ కు చెందిన రేకుల షెడ్డు గాలికి ఎగిరిపోయింది. సాయంత్రం వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. మండలం లో నౌపడలో మాత్రమే గాలివాన కురిసింది. ఉదయం నుంచి భారీ ఎండ తీవ్రత ఎదుర్కొన్న ప్రజలు, ఒక్కసారిగా కురిసిన గాలివానలకు భయాందోళన చెందారు. వర్షం వెలిసినాక ఉక్క పోతలతో ఇబ్బందులు పడ్డారు.

కారులో నాగుపాము కలకలం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ఎంపియుపి మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న లక్కినేని వెంకటరమణ కారులో శుక్రవారం నాగుపాము కలకలం రేపింది. ఎప్పటి మాదిరిగాని తన కారులో బయటికి వెళ్లి వచ్చిన తర్వాత పార్కింగ్ ప్లేస్‌లో ఉంచారు. శుక్రవారం ఉదయం బయటకు వెళ్లేందుకు కారు వద్దకు వెళ్లి డోర్ తీసిన సమయంలో, కారు బ్రేకులు వద్ద నాగుపాము తిష్ట వేసి కూర్చుంది. దీంతో భయభ్రాంతులకు గురైన ఉపాధ్యాయులు పరుగులు తీశారు. అనంతరం మిత్రులు కుటుంబ సభ్యులకు గ్రహించి తర్వాత నాగుపామును బయటకు వెళ్లే చర్యలు చేపట్టారు. ఉపాధ్యాయుడు ప్రాణాపాయం నుంచి తప్పించి తప్పి ఊపిరి పీల్చుకున్నారు.

రిటైర్మెంట్ పొందిన హోంగార్డుకు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా పోలీసుశాఖలో సుదీర్ఘంగా పనిచేసి శుక్రవారం రిటైరైన ఎన్ రాజారావును, జిల్లా ఎస్పీ ఆర్ రాధిక, జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి దుశ్శాలువ కప్పి సన్మానించి జ్ఞాపికను, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆయనకు తక్షణ ఆర్థిక సాయంగా రూ.5 వేలు నగ దు చెక్కును అందజేశారు. ఈ సదర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేశారని, సుధీర్ఘకాలం పాటు కేటాయించిన అన్ని విధులు చక్కగా నిర్వర్తించడం అభినందనీయమన్నారు. భవిష్యత్లో ఎటువంటి సాయం అవసరమైనా పోలీసుశాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సి హెచ్ గోపినాథ్, హోం గార్డ్ ఆర్ఐ బి ప్రేదీప్, ఉమా మహేష్, ఆయా హోమ్ గార్డు కుటంబ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగునకు సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్ యాజమాన్యం ట్రై సైకిల్ అందజేత

విశాలాంధ్ర-పాతపట్నం : సెయింట్ఆన్స్ కాన్వెంట్ స్కూల్లో శుక్రవారం మామిడి తిరుపతిరావు అనే వికలాంగునకు ట్రై సైకిల్ ను స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి అందించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా స్కూల్ ప్రిన్సిపాల్ పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్, బదిలీపై వెళ్లనున్న ప్రిన్సిపాల్ క్రిస్టీజాన్, ఎమ్మెస్ఆర్ఎన్విఆర్ శర్మ, వి.యన్.మూర్తి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పాతపట్నం: ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారిని శుక్రవారం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి గేదెల తుషారావు కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి జడ్జి కుటుంబ సభ్యులతో కలసి విశేష పూజలు నిర్వహించిన అనంతరం నూతనంగా నిర్మించిన అద్దాల మండపాన్ని సందర్శించారు. అర్చకులు ఆశీర్వచనాలు అందించి అమ్మవారి విశిష్టత గూర్చి వివరించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఎంపీటీసీ కొండాల యరకయ్య ఆయనకు దుశ్శాలువాతో సత్కరించి, అమ్మ వారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు న్యాయవాది రాజగోపాల్, పాతపట్నం ఏజీపీ గేదెల సూర్యం, ఆలయ ఈఓ టి. వాసుదేవరావు, చైర్మన్ నూలు ఈశ్వర్ రావు, అర్చకులు గానుగుల సంతోష్ కుమార్, రాయల శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కోడి సుదర్శనరావు, ఎస్ఐ మహమ్మద్ యాసీన్, తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో సర్వే

విశాలాంధ్ర-జలుమూరు : గ్రామస్థాయిలో స్వమితాబాద్ గ్రామకంటం సర్వే పూర్తి చేయడం ఆనంద దాయకమని జలుమూరు తహసీల్దార్ బి.సత్యం అన్నారు నగరికటకం పంచాయతీ దోమనాపల్లి గ్రామంలో జరిగిన సర్వే పూర్తి చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దోమనపల్లి, మాకివలస గ్రామాల్లో సర్వే పూర్తి చేయడం ఎంతో ఆనందం అన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస రావు, సర్పంచ్ ప్రతినిధి రాజారావు, గ్రామ రెవెన్యూ అధికారి సొంగలి రామారావు, సర్వేయరు పాల్గొన్నారు.

వైఎస్సార్ భీమా తక్షణ ఆర్థిక సాయం పంపిణీ

విశాలాంధ్ర -సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతి, ఆర్ మేఘవరం గ్రామానికి చెందిన, సదాశివుని భారతి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. మృతురాలి కుమారుడు సదాశివుని శివగణేష్‌కు వైఎస్సార్ బీమా ఆర్థిక సహాయం 10 వేలు రూపాయలు మేఘవరం పంచాయతీ సర్పంచ్ పరపటి సునీతశ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు, మరువాడ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు సూరాడ జోగారావు, మేఘవరం పంచాయతీ ఉప సర్పంచ్ మంకు సింహాచలం, గంట ఈశ్వర్ రావు, పంచాయతి కార్యదర్శి కోరాడ విద్య, వెల్ఫేర్ అసిస్టెంట్ అంగూరు మధుసూధనరావు, వాలంటీర్ పైల కేశవరెడ్డి, మృతురాలి భర్త నీలాద్రి ఉన్నారు.

జనగన్న కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం పలాసపురం పంచాయతీలో గల జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలు, లింకు రోడ్లనిర్మాణం కోసం కోరుతూ సర్పంచ్ తడక జోగారావు, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద శుక్రవారం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందించారు. ముఖ్యమంత్రి స్పందన కార్యక్రమానికి ఫిర్యాదు చేయగా అందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయమని ఆదేశాలు వచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈమేరకు హౌసింగ్ డీఈ రామచంద్ర, వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్, సచివాలయం ఇంజనీర్ రవిచంద్రలకు వివరాలు అందజేశారు.

11 నుంచి గడూరులో గ్రామ సంబరాలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలంలో మందస గడూరులో సందక్కమ్మగ్రామ దేవత ఉత్సవాలు ఆదివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు సాతుపల్లి శేషయ్య, సాతువల్లి కామేశ్వరరావు, సర్పంచ్ దాసరి కుసుమ పాపారావు, కర్రి తిరుపతి, గ్రామస్తులు తెలిపారు. 11, 12వ తేదీల్లో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా శ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామి శోభాయాత్ర

విశాలాంధ్ర-నరసన్నపేట:స్థానిక సంతతోటలో కొలువైవున్న శ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామి వారి ప్రచార శోభాయాత్ర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కామేశ్వరీనగర్, కలివరపుపేట, సత్యన్నారాయణనగర్, పల్లివీధుల్లో నిర్వహించిన యాత్రలో ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయాన్ని కృష్ణశిలతో పునర్నిర్మాణాన్ని చేయటంలో భాగంగా నిర్వహించిన ఈ శోభాయాత్రలో భక్తులు విరివిగా విరాళాలు అందచేసి, ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు, చౌతా షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 17 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం బారువలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ సెంటర్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థుల్లో 17 మందికి ఉద్యోగాలు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీంభాషా, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయిశ్రీనివాస్, స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ టి.తేజ తెలిపారు. అవకాశాలు లభించిన అభ్యర్థులను వీరందరూ శుక్రవారం జరిపిన ఒక కార్యక్రమంలో అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతావకాశాలు సాధించాలని ఆకాంక్షించారు. తదుపరి బ్యాచ్‌లలో ప్రవేశాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రవేశాలు కొరకు విద్యార్థులు కోఆర్డినేటర్ ఫోన్‌నెంబర్ 9502825143కి సంప్రదించాలని సూచించారు.

గొర్రె పిల్లలు మృత్యువాత

విశాలాంధ్ర-నందిగాం: ఎండ తీవ్రతను తట్టుకోలేక 30 పైగా గొర్రె పిల్లల మృత్యువాత పడ్డాయి. నందిగామ మండలం పోతులూరు రతజన బొడ్డపాడు, అదనాపురం గ్రామాలకు చెందిన బొడ్డ రామయ్య, వీధి గౌరయ్య, నమ్మి లచ్చయ్య గొర్రెలు కాపరులకు సంబంధించిన గొర్రెలు మందలు, మందస మండలం మకృతుల గ్రామంలో గొర్రెలను మేపేందుకు గొర్రెల మందను తీసుకువెళ్లిన తరుణంలో గొర్రె పిల్లలను గుడారంలో ఉంచినప్పటికీ ఎండ తీవ్రతను తట్టుకోలేక 30,పైగా గొర్రెలు పిల్లలు మృత్యువాత పడడంతో కాపలాదారులు కన్నీరు మున్నేరు అవుతున్నారు. ఎండనకా వాననక బ్రతుకుతెరువు కోసం మూగ జీవులను నమ్ముకుని బ్రతికే గొర్రెలు కాపరులు సుమారు మూడు లక్షలు విలువ చేసే జీవులను కోల్పోవడంతో వారి బాధ జీర్ణ జీర్ణతీతమైంది. దీనిపై సంబంధిత అధికారులు, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా షిరిడి సాయిబాబా వార్షికోత్సవ ఉత్సవాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం లింగుడు పంచాయతీ ఎం సున్నపల్లి గ్రామంలో వేంచేసియున్న శిరిడి సాయిబాబా ఆలయం ప్రధమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. లింగుడు పంచాయతీ సర్పంచ్, ఆలయ ధర్మకర్త, పీఠాధిపతి తై.నారాయణరావు, తై.సావిత్రి దంపతులు ఆధ్వర్యంలో వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా సాయి సేవకులు, శిరిడి సాయిబాబా శాఖకు చెందిన గురువులు వందలాదిమంది మహిళలతో సత్య వ్రతాలు చేయించారు. అనంతరం సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని పుర వీధుల్లో ప్రజలకు దర్శించే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తై నారాయణ కుటుంబ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాయితీపై వరి విత్తనాలు

విశాలాంధ్ర-సోంపేట : రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయాభివృద్ధికి రాష్ట్రంలో అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రతి గ్రామంలోను రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వైకాపా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు పేర్కొన్నారు. ఈ మండలం బారువలో వ్యవసాయశాఖ ద్వారా రైతులకు వరి విత్తనాలను శుక్రవారం అందజేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వరి విత్తనాల కోసం ఎండలు, వానలు లెక్కచేయక రైతులు కార్యాలయాల ఆరుబయట పడిగాపులు కాసారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉండేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. 50శాతం రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న వరివిత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి , ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, వైస్ ఎంపీపీ గుడ్రాల శ్రీను, సర్పంచ్ ఎర్ర రజనీకుమారి, ఇఓ టి.వాసుదేవరావు, భువనేశ్వరప్రసాద్ పాణిగ్రాహి, సచివాలయాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : గరంలోని స్థానిక డీసీసీబి కాలనిలో వేంచేసియున్న శ్రీ భూ సమేత వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు అంత్యంత వైభవంగా జరిగింది. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా స్వామి వారికి కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి గోపాలాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ నెల 7 తేది నుంచి శుక్రవారం వరకు శ్రీవారి కళ్యాణ మహోత్సవము అంత్యంత వైభవంగా జరగగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ నెల 7న శ్రీ విశ్వక్సేన ఆరాధన, పుణ్యావచనం, పరిషత్తు కంకణ బందన, రుత్విగ్వరుణ, ప్రతిష్ట సంకల్పం, ధ్వజారోహణం, అంకురారోవణ హెూమాది కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. అలాగే దేవతాహ్వానం, స్వామి వారి తిరువీది ఉత్సవంతో పాటు స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించామని, 8 తేదిన సదస్య మండపారాధన , సుదర్శన హెూమంతో పాటు నారాయణ సేవలో భాగంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. చూర్ణోత్సవం, మహా పూర్ణాహుతి, అవబృదస్నానం జరిపినట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం పుష్ప యాగం కార్యక్రమంలో కార్యక్రమాలను ముగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు దుంపల సన్యాసిరావు, స్వామి వారిని మాజీ ఎమ్మెల్యే , శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ గుండ లక్ష్మీదేవి భక్తి శ్రద్దలతో దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం వేద అశీర్వచనంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి కార్యదర్శి మధు సూధనరావు, సురేష్‌కుమార్, నర్సింగరావు, ఉతాసన, బిందు కృష్ణ, శ్రీనివాసరావు, కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకి సన్మానం

విశాలాంధ్ర-నందిగాం : మండల పరిషత్ ఎంపీడీవో గా పనిచేసి టెక్కలి బదిలీపై వెళ్లిన హెచ్‌డీ రమణమూర్తిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి తన పదవీకాలంలో చేసిన సేవలు వారికి గుర్తింపు నిస్తాయన్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 20 సంవత్సరాలు పాటు అటెండర్ గా పనిచేసిన గాయత్రిని మండల పరిషత్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన శివప్రసాద్‌ను, ఏవోగా బాధ్యతలు స్వీకరించిన ధనలక్ష్మిని, మండల కోఆర్డినేటర్ గా బాధ్యతలు స్వీకరించిన పేరాడ ఆనందరావును స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాను బాలకృష్ణ రావు, పిఆర్‌డి రాజారావు, ఎంఈఓ నరసింహులు, ఏపీవో నాగరాజు, నందిగాం ఎంపీటీసీ అంబోడి విష్ణు, మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ సెంటర్ ఇల్లాకాల్లో వోల్టేజీ సమస్య

- పట్టించుకోని విద్యుత్ సిబ్బంది... - అంధాకారంలో రాపాక గ్రామం

విశాలాంధ్ర-పొందూరు: పొందూరు సబ్ స్టేషన్ సెంటర్ కు కూత వేటు దూరంలో గల రాపాక గ్రామం నో వోల్టేజ్ సమస్యతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. మండలంలోని అతిపెద్ద గ్రామంలో పేరొందిన రాపాక గ్రామ ప్రజలు అసలే టారెత్తిన ఎండలకు తట్టుకోలేని పరిస్థితి ఏర్పడితే మరోవైపు లో వోల్టేజ్ సమస్య వెంటాడుతుందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రామాలయం వీధి, కొండవీది వందాన విధుల్లో నిరాంతరం లో ఓల్టేజీ తో అనేక అవస్థలు పడుతున్నారు. ఒకవైపు దోమలు,మరోవైపు ఊక్కపోత కు విద్యుత్ సమస్య తోడై అనేక అవస్థలు పడవలసి వస్తుందని రాపాక గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. లో ఓల్టేజీ సమస్యలోనూ అప్పుడప్పుడు అధిక విద్యుత్తు ప్రచురించడంతో విద్యుత్ ఉపకణములు కాలిపోయి నష్టపోతున్నామని వాపోతున్నారు. గ్రామంలో లో వాల్టేజీ సమస్య కారణంగా వృద్ధులు చిన్నారులు అనారోగ్యస్తులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమన్నారు. అధికారులు తక్షణమే పట్టించుకుని విద్యుత్ సమస్య పరిష్కారం చేయకపోతే గ్రామస్తులంతా సబ్ సెంటర్ ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

విద్యుత్ సేవలు సక్రమంగా అందించాలి

- విద్యుత్ శాఖ డిఈఈకి సభాపతి తమ్మినేని సీతారాం సూచన

విశాలాంధ్ర-ఆమదాలవలస : తూర్పు తీర విద్యుత్తు పంపిణీ సంస్థ ఆమదాలవలస సర్కిల్ పరిధిలో డిఈఈగా జి. భాస్కరరావు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా ఆమదాలవలస వచ్చారు. శుక్రవారం సభాపతి తమ్మినేని సీతారాం ను ఆమదాలవలస స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో విద్యుత్ శాఖకు సంబంధించిన సేవలు ప్రజానీకానికి సక్రమంగా అందేలా చూడాలని కోరారు. ప్రతి గ్రామంలోనూ విద్యుత్ పంపిణీలో సాంకేతిక పరమైన లోపాలు ఉంటే,వాటిని గుర్తించి సేవలు మెరుగుపరచాలని కోరారు. అదేవిధంగా బొడ్డేపల్లి పేట పూజారిపేట మరియు శ్రీకాకుళం, ఆమదాలవలస రోడ్డు విస్తరణ పనులు అడ్డుగా ఉన్న కరెంట్ స్తంభాలను త్వరితగతిన మార్చాలని ఆయన కోరారు.

నేటితో ముగియనున్న మొదటి విడత శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురంలోని ప్రభుత్వ శ్రీవేంకటేశ్వర డిగ్రీకళాశాలలో సోమవారం నుండి ప్రారంభమైన మొదటి బ్యాచ్ శిక్షణ నేటితో ముగియనున్నట్లు నోడల్ కళాశాల అయిన శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు చింతల చలపతిరావు తెలిపారు.పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఆంగ్లభాష పరిజ్ఞాననైపుణ్యత పెంపొందించేందుకు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ పోల భాస్కర్ అదేశాలు మేరకు ఈప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు నోడల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోల భాస్కర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాప కులకు ఆంగ్లంలో బోధనా నైపణ్యతపెంచేందుకు, ఇంగ్లీష్ స్కిల్స్ అధ్యాపకులలో ఈశిక్షణ తరగతులు ఏర్పాటు చేశారని తెలిపారు.ఇంగ్లిష్, తెలుగు, సంస్కృతం సబ్జెక్టులు తప్పించి మిగిలిన సబ్జెక్టులు బోధించే అధ్యాపకులు తప్పని సరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని తెలిపారు. మొదటి విడతగా 49మందిఅధ్యాపకులు శిక్షణ పొందారని చెప్పారు. మిగిలిన అధ్యాపకులకు రెండో విడతగా ఆదివారం నుండి ఏడు రోజులు పాటు

నిర్వహిస్తామని చెప్పారు.శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో పార్వతీపురం, జిఎల్ పురం, వీరఘట్టం,పాలకొండ, సాలూరు, సీతంపేట, గజపతినగరం,రాజాం, చీపురు పల్లి, విజయనగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తామని చెప్పారు. ఈశిక్షణ తరగతులకు కోర్సు డైరెక్టర్‌గా కళాశాల ఆంగ్ల ఉపన్యాసకరాలు బి. శాంత కుమారి వ్యవహరిస్తున్నారని చెప్పారు.

కొబ్బరి రైతులు కుదేలు... పతనమవుతున్న కొబ్బరి ధర

విశాలాంధ్ర-మందస: జిల్లాలో కొబ్బరి మార్కెట్ రెండు నెలలుగా స్తబ్దతగా ఉంది. ధరలు పతనం.. నాణ్యమైన దిగుమతి లేకపోవడం, పెరిగిన సాగు ఖర్చులు వెరసి కొబ్బరి రైతులు కుదేలవుతున్నారు. జిల్లాలో ఇచ్చాపురం, కవిటి, కంచిలి, సోంపేట, మందస, పలాస, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి మండలాల్లో సుమారు 16 వేల హెక్టార్లలో కొబ్బరి పంట సాగుతుంది. జనవరి నెలలో వెయ్యి కొబ్బరి కాయలు 10వేల రూపాయలుంటే నేడు 6వేల రూపాయలకు పడిపోయింది. వెయ్యి పచ్చి కొబ్బరికాయలు గతంలో 10వేల రూపాయలుంటే నేడు 8,500లకు పడిపోయింది. వెయ్యి కురిడి కొబ్బరికాయలు గతంలో 13వేల రూపాయలు పలికేవి. ఇప్పుడు 10వేల రూపాయలు ధర ఉంది. రైతులకు ఒక కాయపై 4 రూపాయలు కూడా దక్కడం లేదు. దీంతో చెట్ల నుంచి కాయలను దింపడానికి అయిష్టత వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరి కాయ తీసి క్రాస్ చేసే సమయానికి ఒక్కొక్క కాయపై 3 రూపాయలు పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. కాయలు అమ్మి సొమ్ము చేసుకోవడానికి నెల సమయం పడుతుందని, ఈలోపు దింపుడు కార్మికులు, కూలీలు, రవాణా వ్యయం సొమ్ములు సేకరించడానికి ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. మరో వైపు దిగుబడి కూడా తగ్గిపోయిందని, ఏటా ఏప్రిల్, మే నెలల్లో ఎకరాకు 2వేలు నుంచి 2400 కొబ్బరి కాయలు దిగుబడి వచ్చేవి. ప్రస్తుతం వెయ్యి నుంచి 1300 కాయలు మాత్రమే వస్తున్నాయని రైతులు చెబుతున్నారు.

ఉనికి కోల్పోయే ప్రమాదం: జిల్లాలోఉద్యాన శాఖ ఉన్నప్పటికీ కొబ్బరి రైతులకు సూచనలు అందడం లేదనే విమర్శలున్నాయి. సబ్సిడీపై అందించే ఎరువులు సైతం రైతులకు దక్కడం లేదు. పలుకుబడి ఉన్న రైతులకు మాత్రమే అధికారులు మేలు చేకూరుస్తున్నారనే విమర్శలున్నాయి. కేరళ, తమిళనాడుల్లో మాదిరిగా కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కొబ్బరి రైతులు కోరుతున్నారు. సబ్సిడీపై ఎరువులు, రసాయనాలు అందించి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తేనే ఉద్దానంలో కొబ్బరి పంట సజీవగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు.

రెసిడెన్షియల్ డిగ్రీలో రాష్ట్రంలో ఎస్.కే.కే విద్యార్థి ప్రభంజనం

విశాలాంధ్ర-మెళియాపుట్టి: డిగ్రీ రెసిడెన్షియల్ ఫలితాలలో మెళియాపుట్టి మండలానికి చెందిన విద్యార్థి స్టేట్ లో 17వ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించాడు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మెళియాపుట్టి మండలం, సిరియాకండి పంచాయ తీలో గల దుర్బలాపురం గ్రామానికి చెందిన తాడేల రామారావు సుజాతల కుమారుడు తాడేల షణ్ముఖరావు అనే విద్యార్థి ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఫలితాల్లో రాష్ట్రంలో 17వ ర్యాంకు సాధించి ఉత్తీర్ణుడిగా నిలిచాడు. దీంతో తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. తమ కుమారుడు పాఠశాల స్థాయి నుంచే విద్య అంటే అమితమైన మక్కువగా ఉండే వాడన్నారు. రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకు సాధించాడం ఎంతో ఆనందకరంగా ఉందని ఇలా మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థి మాట్లాడుతూ తమకు సోషల్ స్టడీస్ అంటే ఇష్టమని డిగ్రీలో బిఏ చదివి మంచి ఉన్నత స్థానానికి వెళతానన్నారు. అనంతరం ఎస్.కె.కె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దయానంద్ రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంకు సాధించిన విద్యార్థికి అభినందించారు. తమ కళాశాలలో విద్యనభ్యసించి రాష్ట్రంలో 17 వ ర్యాంకు సాధించాడం సంతోషకరంగా ఉందన్నారు. ఇంటర్ మీడియట్ లో సైతం 1000 మార్కులకు 904 మార్కులు సాధించాడన్నారు. అనంతరం పలువురు గ్రామస్తులు, కళాశాల సిబ్బంది విద్యార్థికి అభినందించారు.

46వ డివిజన్ శాంతినగర్‌లో గడపగడపకు కార్యక్రమం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలోని స్థానిక 46 డివిజన్ శాంతినగర్ కాలనీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ అధ్యక్షతన వార్డు ఇన్‌చార్జ్ ఆలుగుబెల్లి నాగభూషణం సారధ్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు వివరించారు. కులాలకు ప్రాంతాలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో శాంతి నగర్ కాలనీను ఒక మోడల్ కాలనీగా రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 46 డివిజన్‌కు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిమిత్తం రూ 40 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తూ నవరత్నాలు అమలు ద్వారా సమ సమాజ స్థాపన సాధ్యపడుతుందన్నారు. చంద్రబాబు నాయుడు మహానాడులో విడుదల చేసిన మానిపెస్టో బూటకమని, వైసీపీ మేనిపెస్టోను పేర్లు మార్చి కాపీ కొట్టారని ఆరోపించారు. జన్మభూమి కమిటిల పేరిట దోడిపిని ప్రోత్సహించిన ప్రభుత్వం వైసీపీ విధానం కాదన్నారు. వైసీపీ కార్యకర్తలు పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయారన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేష్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.16 కోట్లు రూపాయిలతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చురుకుగా జరుగుతున్నాయన్నారు. మురికివాడల సమగ్రాభివృద్ధికి రూ.5 కోట్లు



మంజూరి చేసినట్లు తెలిపారు. 24 గంటలు తాగు నీరు అందించే ఏకైక కార్పోరేషన్ శ్రీకాకుళం అని చెప్పారు. శాంతి నగర్ కాలనీలోని మౌళిక వసతులు కల్పనకు అగ్రతాంబూళం ఇస్తామన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు మరో పార్కును స్థానికంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. డివిజన్ ఇన్‌చార్జ్ ఆలుగుబెల్లి నాగభూషణరావు శాంతినగర్ కాలనీలోని 46 డివిజన్‌లోని సమస్యలను అధికారులకు వివరించగా కమిషనర్ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షుడు సాదు వైకుంఠం, సుంకర కృష్ణ, కోటిపిల్లి మెహన్, నిక్కు అప్పన్న, వివిఎన్ రాజశేఖర్, పందిరి అప్పారావు, తవిటి నాయుడు, భట్లు, అలిగి దినేష్, కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

శాంతమ్మకు అభినందనలు తెలియజేసిన జెడ్పీటీసీ, ఎంపీపీ

విశాలాంధ్ర-మెళియాపుట్టి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 12వ తేదీన దేశంలో గల పలువురు గిరిజనులతో మామేకమవుతున్న విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో మెళియాపుట్టి మండలంలోని పరుసరాంపురం పంచాయతీ నందవ గ్రామానికి చెందిన మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శాంతికుమారి ఎంపిక కావడంతో ఆమెను జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ ఉదయ్ కుమార్ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఆమెను ఎంపిక చేసినందుకు ఐటిడిఏ పిఓ కల్పనా కుమారి కు, వెలుగు ఏపీఎం లలితలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ మండలవాసి అందులో ఒక మారుమూల ప్రాంతం నుంచి వెళ్ళి రాష్ట్రపతితో ముఖాముఖిగా మాట్లాడం తమ మండలానికి ఎంతో గర్వకారణమన్నారు.

ఏపీఆర్జేసీ ఫలితాల్లో వెంకటసాయికి 54వ ర్యాంకు

విశాలాంధ్ర-పాతపట్నం : రాష్ట్ర విద్యాశాఖ గురువారం విడుదల చేసిన ఏపీఆర్జేసీ ఫలితాల్లో పాతపట్నం విజ్ఞాన్ స్కూల్ విద్యార్థి కె. వెంకటసాయి (బైపీసీ గ్రూప్) 54వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. ఈ విద్యార్థి ఓపెన్ క్యాటగిరిలో ఎంపికయ్యాడు. ఈనెల 13న గుంటూరులో జరగనున్న కౌన్సిలింగ్‌కు హాజరుకానునట్లు ప్రిన్సిపల్ శ్రీధర్ పట్నాయక్ మీడియాకు తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయి 54వ ర్యాంకు సాధించిన విద్యార్థికి ప్రిన్సిపాల్ శ్రీధర్ పట్నాయక్, కరస్పాండెంట్ గంగాధర్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ గంగాధర్ మాట్లాడుతూ.. మా విద్యాసంస్థకు ఏటా వందలోపు ర్యాంకులు సాధించడం గత 23 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. అంతే కాకుండా మా సంస్థ నుండి ప్రతి సంవత్సరం ఏపీఆర్జేసీకు 10 నుంచి 15 మంది వరకు విజయం పొందుతున్నట్టు ఆయన వివరించారు.

సమాజానికి చేసిన సేవలు మనిషికి గుర్తింపు

- 'బొడ్డేపల్లి' ఆశయాలను నెరవేరుస్తా...
- టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: సమాజానికి నాయకులు చేసిన సేవలు గుర్తింపునిస్తాయని, చేసిన పనులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు ఆమదాలవలస మాజీ శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం అక్కులపేట గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాల్ రావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భూమ్యాకాశాలు ఉన్నంత వరకు బొడ్డేపల్లి రాజగోపాల్ రావు సజీవంగానే ఉంటారని కొనియాడారు. ఈ సందర్భంగా పాల్గొన ఆయన మాట్లాడుతూ సమాజంలో ఏ వ్యక్తి అయినా చేసిన సేవలు గుర్తింపునిస్తాయని జిల్లా పార్లమెంట్ సభ్యుడిగా స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాల్ రావు తన పదవీకాలంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించారని ఆయన సేవలను కొనియాడారు. సహకార రంగంలో చక్కెర కర్మాగారం స్థాపన, రాగోలు ఆముదాలవలస ప్రాంతాల్లో రైతు సంక్షేమం కోసం పరిశోధన కేంద్రాలు స్థాపన లతోపాటు మరెన్నో అభివృద్ధి పనులు జిల్లాకు అందించిన ఘనత బొడ్డేపల్లి రాజగోపాల్‌రావు అని ఆయనని స్మరించుకున్నారు. రాజగోపాలరావు ఆశ యాలను వారసత్వంగా తీసుకుని మీ అందరి సహకారంతో నెరవేర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, మాజీ ఎమ్మెల్సీ పీరు కట్ల విశ్వప్రసాద్, శ్రీనివాసాచార్యులు పేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, కట్యాచార్యుల పేట ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ లతోపాటు టిడిపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్, మొదలవలస రమేషు, బొడ్డేపల్లి మల్లేశ్వరరావు, బి చిరంజీవి , బి గోవిందరావు బివి రమణమూర్తి లతోపాటు టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు

- ప్రతి గడపకు సంక్షేమ పథకాలు పరవళ్లు తొక్కుతున్నాయి
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వైసీపీ సర్కార్ తోనే సాధ్యం
- వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఇచ్చిన మాటకు కట్టుబడి, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలుపరిచిన ఖ్యాతిని దక్కించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధన్యుడని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం చిట్టివలస గ్రామంలో నిర్వహించిన 'జగనన్న మాట... నాని అన్న బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామ మహిళలు ప్రజలతో మమేకమై ఇష్ట గోస్తిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి సర్కార్ హయాంలో అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. 23 ఏళ్ల సుదీర్ఘ సేవలు అందించిన కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. సిపిఎస్ రద్దుతో జిపిఎస్ అనే సరికొత్త పెన్షన్ విధానం రూపకల్పన ద్వారా, ఉద్యోగుల మనస్సులను గెలిచారన్నారు. కరోనా కష్టకాలంలోనూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మనసున్న ముఖ్యమంత్రిని.. వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం అందించాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నేత హెూదాలో పాదయాత్ర సమయములో అన్ని వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారన్నారు.

ముఖ్యంగా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు.ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగు విడతలుగా మాఫీ చేస్తామని చెప్పి మూడు విడతలుగా నిధులను మంజూరు చేసారన్నారు.వేల కోట్ల రూపాయలను నేరుగా ప్రజల ఖాతాలలో జగన్ ప్రభుత్వం జమ చేయడం చరిత్రాత్మకమన్నారు. స్థానిక నాయకులు బమ్మిడి అచ్యుత్, శ్యామలరావు, గురుగుబెల్లి నీలరావు, తాండ్ర ధనుంజయ్, బెండి జయరామ్, ఏ పి యం కుర్మరావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.